RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 41 పేజీలు - 04 వెల - 04/- గురువారం 14 నవంబర్ 2024

## మోసాలు బయటపడతాయనే
# బడ్జెట్ ఆలస్యం

- కూటమి ప్రభుత్వ బడ్జెట్ పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్
- ఈ నెల 11న బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం
- గవర్నర్ తో కూడా అబద్ధాలు చెప్పించారన్న జగన్
- చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అంటూ విమర్శలు



అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి: ఈ నెల 11న ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, అదే రోజున కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో బడ్జెట్ సమర్పించారు. ఇందులో మూలధన వ్యయం రూ.32,712 కోట్లు కాగా, ద్రవ్యలోటు రూ.68,743 కోట్లు అని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పై తాజాగా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ బడ్జెట్ పత్రాలు చూస్తే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అనే విషయం అర్థమవుతుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ఇప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టారని, బడ్జెట్ ప్రవేశపెడితే మోసాలు బయటపడతాయని ఇన్ని నెలలు జాప్యం చేశారని వ్యాఖ్యానించారుమిగతాది 2లో...

## బ్రిటన్-భారత్ భాగస్వామ్యం
# బలోపేతం

- సీఎం చంద్రబాబును కలిసిన బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్
- చంద్రబాబును డైనమిక్ నేతగా అభివర్ణించిన బ్రిటీష్ హైకమిషనర్
- టెక్నాలజీ పట్ల అనురక్తి ఉన్న నాయకుడని కితాబు
- చంద్రబాబును కలవడం సంతోషదాయకమని వెల్లడి

4లో






## శాసనమండలి నుంచి
# వైసీపీ వాకౌట్

అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి: ఏపీలోని విశాఖపట్నం జిల్లాలో డయేరియాతో మరణాలు జరిగితే అసలు మరణాలే లేవంటూ శాసన మండలి సమావేశంలో మంత్రి పేర్కొనడాన్ని నిరసిస్తూ శాసనమండలి నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు బుధవారం వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో మండలి ప్రతిపక్ష వైసీపీ నేత , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ డయేరియా కేసుల గురించి ప్రశ్నోత్తరాల సమయంలో సమస్యను లేవనెత్తారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ సమాదానమిస్తూ డయేరియాతో ఎవరూ చనిపోలేదని సమాదానం ఇచ్చారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియాతో 200 మంది బాధితులు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందగా పదుల సంఖ్యలో చనిపోయరాని ఆరోపించారు. అధికారులు కూడా వచ్చి పరిశీలించారని వివరించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వచ్చి 10 మంది చనిపోయారని చెప్పారని గుర్తు చేశారు. సంబంధిత మంత్రి ఎవరూ చనిపోలేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. డయేరియా మరణాలను తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని బొత్స విమర్శించారు. బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ రూ. 2 లక్షల సహాయం చేశారని వెల్లడించారు. ప్రభుత్వం ఎందుకు ఇప్పటివరకు పరిహారం ప్రకటించలేదని నిలదీశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.



## ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు

అధికారికంగా ప్రకటించిన చంద్రబాబునాయుడు 2లో

## రేషన్ అవినీతిపరుల
# అరెస్టులు తప్పవు

- రేషన్ మాఫియా అక్రమార్కులకు మంత్రి నాదెండ్ల వార్నింగ్
- ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేసినట్లు వెల్లడి
- 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నామని వివరణ
- అక్రమ రవాణా జరగకుండా ప్రజల భాగస్వామ్యం అవసరమని పిలుపు



అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి: ఏపీ పౌరసరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ మాఫియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం సబ్సిడీపై రేషన్ బియ్యం అందిస్తుంటే... కొంతమంది రేషన్ మాఫియాగా ఏర్పడి అక్రమంగా రేషన్ బియ్యం తరలించడం దారుణం అని అన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ, మిగతాది 2లో...

## అసభ్య పోస్టులు పెట్టిన వారిపై
# కేసులు పెడితే తప్పేముంది?



### పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేం

అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి: సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కేసులు పెడుతున్నారంటూ పిల్ వేయడంపై హైకోర్ట్ అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియా ఆక్టివిస్టలపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు విజయబాబు వేసిన పిల్‌పై హైకోర్ట్‌లో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులకు సంబంధించి పిల్ వేయడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని న్యాయస్థానం ప్రశ్నించింది. ఒక దశలో న్యాయమూర్తులను కూడా అవమానపర్చేలా పోస్టులు పెట్టారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టీకరించింది. పోలీసులు పెట్టిన కేసులపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చని వెల్లడించింది.
మిగతాది 2లో...

# త్వరలోనే విశాఖ మెట్రో

ప్రాజెక్టును ప్రారంభిస్తున్న తెలిపిన మంత్రి నారాయణ



2లో

## రెండేళ్లలో ట్రైబల్
# యూనివర్సిటీని పూర్తిచేస్తాం

- విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై బుచ్చయ్య చౌదరి, బోండా ఉమ ప్రశ్నలు
- వివరంగా సమాధానమిచ్చిన మంత్రి నారా లోకేశ్
- 2019లో నిర్ణయించిన స్థలంలోనే సెంట్రల్ వర్సిటీని పూర్తిచేస్తామని హామీ
- తమకు పేరొస్తుందన్న ఉద్దేశంతోనే గత ప్రభుత్వం స్థలం మార్చిందని విమర్శ



అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి:వచ్చే రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో ప్రకటించారు. రాజకీయంగా తమకు మంచి పేరు వస్తుందన్న దుగ్ధతో గత ప్రభుత్వ హయాంలో ట్రైబల్ వర్సిటీ స్థలం మార్చి అయిదేళ్లు పనులు ముందుకు సాగకుండా జాప్యం చేశారని విమర్శించారు. 2019లో నిర్ణయించిన స్థలంలోనే వచ్చే రెండేళ్లలో సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మిగతాది 2లో...




2లో

## హెచ్‌ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై విచారణ వాయిదా

- హెచ్‌ఆర్సీ, లోకాయుక్త కమిషన్ ల తరలింపుపై పిటిషన్లు
- ఆయా సంస్థలను అమరావతిలోనే ఉంచుతామన్న కూటమి ప్రభుత్వం
- ఆ మేరకు చట్టసవరణ చేస్తామని వెల్లడి

# రేషన్ అవినీతిపరుల అరెస్టులు తప్పవు

బియ్యం అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేయడంతో పాటు 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం అక్రమార్కుల అరెస్టులు తప్పవని హెచ్చరించారు. రేషన్ లో అవినీతికి పాల్పడిన వారు తమ నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లులపై తనిఖీలు జరుగుతున్నాయని, ఇప్పటికే కృష్ణా, గోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాలో స్వయంగా తానే తనిఖీలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

కాకినాడలో 13 రైస్ మిల్లులపై గతంలో తనిఖీలు నిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు నాదెండ్ల పేర్కొన్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయకుండా అడ్డుకునేందుకు చెక్‌పోస్ట్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సంస్కరణల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు కలిసి ఎన్‌ఓసీ సర్టిఫికెట్ ఉంటేనే పోర్ట్ అధికారులు బియ్యం ఎగుమతికి అనుమతించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం కిలో 43 రూపాయల 40 పైసలకు కొనుగోలు చేసి పేద ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమ రవాణా చేయకుండా ప్రజలు కూడా అడ్డుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

పీడీఎస్ రైస్ అక్రమ మళ్లింపులో కొంతమంది ఎండీయూ ఆపరేటర్ల ప్రమేయం ఉందని స్పష్టం చేశారు. అందులో భాగంగా కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎనిమిది మంది ఎండీయూ ఆపరేటర్లకు జరిమానా విధించడంతో పాటు ఒక ఎండీయూ ఆపరేటర్‌ను తొలగించడం జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ శాసనమండలిలో వివరించారు

## మోసాలు బయటపడతాయనే
# బడ్జెట్ ఆలస్యం

గత ప్రభుత్వ హయాంలో... ఏపీ అప్పుల్లో శ్రీలంకను మించిపోతోందని తప్పుడు ప్రచారం చేశారని, ఇదే అంశాన్ని దత్తపుత్రుడితోనూ మాట్లాడించారని జగన్ వెల్లడించారు. ఎన్నికల ముంగిట రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లు అని ప్రచారం చేశారని, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక అవే అబద్ధాలను గవర్నర్ తో కూడా చెప్పించారని మండిపడ్డారు. “మేం 2019లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం అప్పులు రూ.3.13 లక్షల కోట్లు. 2024లో మేం అధికారం నుంచి దిగిపోయే నాటికి అప్పులు రూ.6.46 లక్షల కోట్లు. చంద్రబాబు హయాంలో అప్పులు 19 శాతం పెరిగితే... మా హయాంలో పెరిగిన అప్పుల శాతం 15 మాత్రమే. ఇప్పుడు చెప్పండి... అప్పు రత్న పురస్కారం ఎవరికి ఇవ్వాలి? ఆర్థిక క్రమశిక్షణ పాటించింది ఎవరు?” అంటూ జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ఇప్పుడు కూడా అబద్ధాలు చెబుతుండడం చూస్తుంటే సూపర్ సిక్స్ హామీలకు ఎగనామం పెట్టేట్టున్నాడని జగన్ దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు.... ఈ ఆరు నెలల్లోనే రూ.17 వేల కోట్ల మేర విద్యుత్ బిల్లులు బాదేశాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రానికి రిలయన్స్ వచ్చింది... మేం ఉన్నప్పుడే అంబానీ, అదానీ ఏపీకి వచ్చారు.... కానీ ఆ ప్రాజెక్టులన్నీ తామే తీసుకువచ్చినట్టు కూటమి నేతలు చెప్పుకుంటున్నారని జగన్ విమర్శించారు.

# ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు

అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి: ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఖరారయ్యారు. ఈ నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. డిప్యూటీ స్పీకర్ పదవికి ఇవాళ నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో బుధవారం ఆయన నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ రాజు ఎంపిక లాంఛనప్రాయంగానే జరగనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఎన్డీయే కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. వైసీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యే ఉండటం.. పైగా వారు శాసన సభకు దూరంగా ఉండటంతో ఏకగ్రీవంగానే రఘురామ ఎన్నిక కానున్నారు. బీజేపీలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన రఘురామ కృష్ణరాజు 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు. నరసాపురం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. కానీ కొంతకాలానికే జగన్‌పై ఆయన విమర్శలు చేస్తూ రెబల్‌గా మారారు. ఈ క్రమంలో గత ఎన్నికల ముందు రఘురామ టీడీపీలో చేరారు. ఉండి నుంచి ఎమ్మెల్యేగా పోటీ గెలిచారు.

## అసభ్య పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెడితే తప్పేముంది?

అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై పోలీసులు చట్టనిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తుంటే తాము ఎలా నిలువరించగలమని వ్యాఖ్యలు చేసింది. పిల్‌కు సంబంధించి తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఇటీవల కాలంలో కొన్ని సోషల్ మీడియాల్లో కొంతమంది మహిళలను కూడా దూషిస్తూ పెట్టిన పోస్టులను హైకోర్టు ధర్మాసనం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనికి ముందే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మాత్రం జడ్జిలపై కూడా పోస్టులు పెట్టారని, ఇలా అసభ్యకరంగా పోస్టులు పెడితే తామెలా నిలువరించగలమని నిలదీసింది. అదేవిధంగా అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిని పోలీసులు చట్టం ప్రకారం తప్పనిసరిగా వారిపై కేసులు నమోదు చేస్తారని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ హైకోర్టు బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వమని పునరుద్ఘాటించింది. ఈ విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టడం క్షమార్హం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. కాగా.. సోషల్ మీడియా ఆక్టివిస్ట్‌లపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు విజయబాబు హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. అయితే జగన్ జమానాలో విజయబాబు కీలక పదవులు నిర్వాంచారు. అంతేకాదు గతంలో ఒక పత్రికకు ఎడిటర్‌గా కూడా విజయబాబు వ్యవహరించారు.

## హెచ్‌ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై ఏపీ హైకోర్టులో విచారణ వాయిదా

అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి:

మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ), లోకాయుక్త కమిషన్ లను అమరావతి నుంచి తరలింపు అంశంపై ఏపీ హైకోర్టులో నేడు విచారణ జరిగింది. హెచ్‌ఆర్సీ, లోకాయుక్త కమిషన్ లను అమరావతిలోనే ఉంచుతామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయా సంస్థలను అమరావతిలోనే కొనసాగించేందుకు వీలుగా చట్టసవరణ చేస్తామని పేర్కొంది.

హెచ్‌ఆర్సీ, లోకాయుక్త కమిషన్ తరలింపుపై మద్దిపాటి శైలజ అనే మహిళ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాస్ వాదనలు వినిపించారు. అనంతరం, తదుపరి విచారణను హైకోర్టు మూడు నెలలకు వాయిదా వేసింది.

# కులమతాలకు అతీతంగా ముందుకు సాగాలి.!

## -విజయవాడలో భిన్నత్వంలో ఏకత్వం సదస్సు.
## -హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి ఫరూక్,రవిశంకర్.

ఆంధ్ర ప్రగతి విజయవాడ నవంబర్ 13:

కుల మతాలకతీతంగా, జాతి వైషమ్యాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ముందుకు సాగినప్పుడే శాంతి సౌభ్రాతృత్వంతో కూడిన సమాజం ఆవిష్కృతమవుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం విజయవాడలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భిన్నత్వంలో ఏకత్వం సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథులుగా శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడారు. కుల మతాలను, వర్గవైషమ్యాలను రెచ్చగొట్టి కొందరు తమ స్వార్థం కోసం కుట్రలు పన్నేవారు ఉన్నారని, అలాంటి వారి ని పట్టించుకోకుండా కుల




మతాలకతీతంగా మిత్ర బంధంతో, సోదర భావంతో ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తనకు బైపాస్ సర్జరీ జరిగినప్పుడు నంద్యాలలో గురుమూర్తి అనే ఆర్యవైశ్య కులానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు రక్తదానం చేశాడని ఫరూక్ గుర్తు చేసుకున్నారు. శాసన సభాపతిగా ఉన్న అయ్యన్నపాత్రుడు తో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి 40 సంవత్సరాలుగా ఇప్పటివరకు కుల మతాలను పక్కనపెట్టి స్నేహబంధంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గతంలో తామిద్దరం మంత్రివర్గంలో ఉన్నప్పుడు విజయవాడలో పక్కపక్క ఇళ్ళలోనే ఉండేవారమని, తామీద్దరికీ ఒక్క వ్యక్తే వంట చేసేవారని, ప్రస్తుతం కూడా పక్కపక్క ఇళ్లలోనే ఉన్నామని, ఒకే వంట మనిషి చేతి వంట తింటున్నామని, స్నేహానికి కులాలు మతాలు అడ్డు రావని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా కుల మత జాతి బేధాలను పక్కన పెట్టాలని, మనమంతా మనుషులం అని, ఒకే రక్తమని మంత్రి ఫరూక్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫరూక్ షుబ్లీ తదితరులు హాజరయ్యారు.

# కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున తల్లిదండ్రుల వర్ధంతిన ఘనంగా అన్నదానం

## -అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్, సీఐ.
## -కౌన్సిలర్ పిచ్చికె నాగార్జునను ఆదర్శంగా తీసుకోవాలంటున్న ఎన్ఎండి ఫయాజ్ సీఐ.








ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 13:
నంద్యాల పట్టణంలోని ఒకటో వార్డు కౌన్సిలర్ పిచికే నాగార్జున తల్లిదండ్రులు లక్ష్మమ్మ , ప్రసాద్ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం 17వ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణ శివారు ఎస్ఆర్బిసి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్ నందు మరియు ఆర్ఎస్ రోడ్లో ఉన్న సెయింట్ లూకా అంధుల పాఠశాల నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల ఒకటవ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ పిచ్చికే ఇది నాగార్జున వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం అభినందిస్తున్నామన్నారు. నేటి సమాజంలో కొంతమంది తల్లిదండ్రులు వారమని వృద్ధాశ్రమాలలో వదులుతున్న వదిలి చేతులు దులుపుకుంటున్న తరుణంలో చనిపోయిన తల్లిదండ్రులను స్మరిస్తూ వారి వర్ధంతి సందర్భంగా పిచ్చికే నాగార్జున అన్నదానం చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు కౌన్సిలర్ నాగార్జునను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం: లోకేశ్

విభజనచట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై శాసనసభ్యులు బుచ్చయ్యచౌదరి, బోండా ఉమ అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో లోకేశ్ సమాధానమిచ్చారు. 2014-19 మధ్య చంద్రబాబునాయుడు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సెక్టార్ వైజ్ ఫోకస్ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాకు కియా తెచ్చారని, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, నెల్లూరులో విండ్ టర్బయిన్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, సెల్‌ఫోన్, ఉభయగోదావరిలో ఆక్వా, ఉత్తరాంధ్ర ఐటీ, మెడికల్ డివైజ్, ఫార్మా పరిశ్రమలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. విభజన చట్టంలో రాష్ట్రానికి కేటాయించిన విద్యాసంస్థలను కూడా వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటుచేశారని, ఐఐటీ తిరుపతికి, ఐఐఎం విశాఖకి, ఎన్ఐటీ తాడేపల్లిగూడేనికి, ట్రిపుల్ ఐటీ కర్నూలుకు, సెంట్రల్ వర్సిటీ అనంతపురానికి కేటాయించారని వివరించారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఇదేనని, 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడం కాదని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. ఐఐటీ తిరుపతికి ఆగస్టు 9, 2016లోనే భూములు కేటాయించి పనులు ప్రారంభించామని, ఎన్ఐటీ తాడేపల్లిగూడేనికి ఏప్రిల్ 16, 2016లో 172 ఎకరాలు, విశాఖలో ఐఐఎంకు ఏప్రిల్ 16, 2016లో 240 ఎకరాలు భూములు, సెంట్రల్ వర్సిటీ అనంతపురానికి ఏప్రిల్ 16, 2016లో 491 ఎకరాలు, ఐషర్‌కు 255 ఎకరాలు, ట్రిపుల్ ఐటీలకు కూడా అప్పట్లోనే భూములు కేటాయించినట్టు పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన భూములు కేటాయించడమేగాక, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, పనుల పురోగతిని ఆనాడు ప్రతినెలా ముఖ్యమంత్రి సమీక్షించారని చెప్పారు.

అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విభజన చట్టంలో ఉన్న విద్యా సంస్థలను కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, పనులను పూర్తిచేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేశారని కొనియాడారు. ఆయా విద్యాసంస్థలకు పెండింగ్ లో ఉన్న రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామని లోకేశ్ వివరించారు.

# త్వరలోనే విశాఖ మెట్రో

## ప్రాజెక్టును ప్రారంభిస్తున్న తెలిపిన మంత్రి నారాయణ

అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి:

విశాఖ మెట్రోల రైలుపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. త్వరలోనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారభించనున్నట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి తెలిపారు. బుధవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవగా.. స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైల్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. 2018లో మెట్రోరైల్ టెండర్‌ల వరకూ వెళ్లిపోయిందని.. అయితే విశాఖపట్నం ఓ ప్యాలెస్ కట్టుకోవడానికే పరిమితం అయ్యారని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కోల్‌కతాలో మొత్తం మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విభజన చట్టంలో ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. మెట్రోరైల్ ఫస్ట్ ఫేజ్‌లో మరో ఆరు కిలోమీటర్లు పెంచితే మరింత ఉపయోగం ఉంటుందని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం ఫీజిబుల్ రిపోర్టు తయారు చేసి ఇవ్వమన్నారని.. 2015లో డీపీఆర్ తయారు చేసి ఇచ్చామని తెలిపారు. అప్పుడు మీడియం మెట్రో అన్నారని.. 2016లో పీపీపీ మాడల్‌లో చెప్పారన్నారు. న్యూ మెట్రో పాలసీ ప్రకారం ధరఖాస్తు చేయమని తరువాత చెప్పారని తెలిపారు. ఢిల్లీ మెట్రో అధికారులు విశాఖ, విజయవాడకు లైట్ మెట్రోను సిఫారస్సు చేశారన్నారు. గతంలో ఇచ్చిన టెండర్లను వైసీపీ ప్రభుత్వం 2019లో క్యాన్సిల్ చేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వానికి మెట్రో చేయాలనే ఉద్దేశమే లేదని విమర్శించారు. అయితే కేంద్రంతో మాట్లాడి కలకత్తా మోడల్‌లో మెట్రో ప్రాజెక్టును ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై సమగ్ర రవాణా ప్రణాళికను (సీఎంపీ) సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లుచెప్పారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం విశాఖ, విజయవాడకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా పక్కన పెట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు పొడిగించాలనే సాకుతో డీపీఆర్‌ను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెట్రో ప్రాజెక్ట్‌పై స్వయంగా కేంద్రమంత్రిని కలిసినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాశారన్నారు. విశాఖపట్నంలో మొత్తం 76.90 కిలో మీటర్ల మేర రెండు ఫేజ్‌లలో నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం చేపడతామని అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అట్టహాసంగా మొదలైనా డిస్ట్రిక్ లెవెల్ సబ్ - జూనియర్స్ డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 13:
నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ %ు% పీ.జి కళాశాలలోని ఆర్కే బ్యాడ్మింటన్ అకాడమీ నందు క్రీడ భారతి - నంద్యాల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ లెవెల్ సబ్ - జూనియర్స్ డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.
ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా రామకృష్ణ విద్య సంస్థల అధినేత మరియు రాయలసీమ జోన్ ఛైర్మెన్ డా. జి. రామకృష్ణ రెడ్డి మరియు శాంతినికేతన్ విద్యా సంస్థల ఛైర్మన్ ఏన్. సుధాకర్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ మరియు ఏన్. సుధాకర్ డిస్ట్రిక్ సెక్రేటరి మరియు రామకృష్ణ పి జి కళాశాల డైరక్టర్ జి. హేమంత్ రెడ్డి క్రీడ పోటీలను ప్రారంభించారు.
ముఖ్య అతిథి డా. జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలి అని ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించిన క్రీడా భారతి నిర్వాహకులకు అబినందనలు తెలియచేశారు . నంద్యాలలో షటిల్ బాడ్మింటన్ లో ఎంతో మంది క్రీడాకారులను స్టేట్ ,నేషనల్ లెవెల్ వరకు అందించిన ఘనత నంది అకాడమీ కి ఉంది



అని గతం లో పి.వి సింధు కూడా నంద్యాల్ ప్లేయర్ అని నంద్యాల జిల్లా నుంచి ఇంకా చాల మంది క్రీడా కారులను ప్రోత్సహించాలి అనే ఉదేశం తో ఆర్కేబాడ్మింటన్ నందు ఇ రోజు ఈ పోటీలను నిర్వహించం జరుగుతుంది . క్రీడా భారతి లక్ష్యం ప్లేయర్స్ ని తయారు చేయడం అని ఒలంపిడ్ గేమ్స్ లో దేశం తరుపున మేడేల్స్ తినుకొని వచ్చే విధంగా సాధన చేయాలి అని తెలియచేశారు.
సల్మాప్ స్కూల్ ఛైర్మన్ మరివు డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఎస్. సుధాకర్ మాట్లాడుతూ క్రీడా భారతిని నంద్యాల్ కి పరిచయం చేసి క్రీడా కారుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిరివహించిన డా. జి. రామకృష్ణ రెడ్డి కి




ధ్యానవాదములు తెలియచేస్తునము. రాబోయే రోజులలో ఇలాంటి క్రీడలను ముందుకు తీసుకోని వెళ్ళాలి అని తెలియజేశారు.శ్రీ రామకృష్ణ పి.జి కలశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఇలాంటి క్రీడలను ముందు కు తీసుకోని వెళ్లి క్రీడాకారులను స్కూల్ , డిస్ట్రిక్ , స్టేట్ లెవెల్స్ వరకు తీసుకోని రావడం లో కోచ్ లు చాల ముఖ్యం అని తెలియచేశారు.అనంతరం క్రీడలను డాక్టర్ జి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు

# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

## ఎనిమిది మోటార్ సైకిళ్ల స్వాధీనం.

### - ఆళ్లగడ్డ డీఎస్పి రవికుమార్




ఆంధ్రప్రదేశ్ ఆళ్లగడ్డ నవంబర్ 13:
ఆళ్లగడ్డ పట్టణ మరియు పలు ప్రాంతాలలో జరిగిన వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మీ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 7,77,000/- విలువ చేసే ఎనిమిది మోటార్ సైకిల్ ళ్ల ను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ తెలిపారు. ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ పలు మోటార్ సైకిల్ ళ్ల చోరీ కేసులలో లక్ష్మీ కుమార్ నిందితుడు అన్నారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు పంపుతున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కేసులో చక్కని ప్రతిభ చూపి నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు. ప్రజలు తమ మోటార్ సైకిల్ ను పార్కింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, డైనమిక్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ సూచించారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ టౌన్ సిఐ చిరంజీవి, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా, మరియు పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వ్యక్తిగత అర్జీల సమర్పణ

## గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 13:

ఈనెల 18వ తారీఖున పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి. ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ కోశాధికారి సురేష్ సిపిఐ శాఖా కార్యదర్శులు యం హబీబ్ బిగ్ దప్పు ఖలీల్ చాంద్ భాష తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హాయంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్లస్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు. ఆ ప్రభుత్వం




ఇచ్చిన ఆ స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదు అందుకని ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలి రోడ్లు విద్యుత్తు తాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి అదేవిధంగా గత ప్రభుత్వం హౌసింగ్ రుణం లక్ష్యా 80 వేల రూపాయల చొప్పున ప్రకటించడం జరిగింది కానీ అది ఏమాత్రం ఇంటి నిర్మాణానికి సరిపోదు బిల్డింగ్ కు సంబంధించి ముడి సరుకులు విపరీతంగా పెరగడం వల్ల ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించాలి. అంతేకాదు ఇల్లు లేని నిరుపేదలు సొంతంగా అర్జీలు తీసుకొని వ్యక్తిగతంగా పార్టీ నాయకులతో అర్జీలు ఇవ్వాలని అన్నారు ఈ సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 18వ తారీకు అన్ని సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలతో వ్యక్తిగత అర్జీలను ఇప్పించడం జరుగుతుందని అన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టినందుకు వ్యక్తిపై కేసు నమోదు

### -సిరివెళ్ల ఎస్సై చిన్న పీరయ్య .

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 13: సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుపై ఫిర్యాదు అందినట్లు ఎస్సై చిన్నపిరయ్య తెలిపారు. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణానికి చెందిన శ్యామ్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో అసభ్యకర అనుచిత పోస్టులు చేసినట్లు గుర్తించిన ఐ- టీడీపీ స్పోక్ పర్సన్ గౌండ యూసుఫ్ భాష ఫిర్యాదు చేయడంతో చట్టపరంగా అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# డోన్ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ తిరిగి ఏఐటియుసి లో చేరిక




ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 13:
డోన్ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ అందరూ తిరిగి ఏఐటియుసి లో చేరినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి .సుంకయ్య ఏఐటియుసి డోన్ నియోజకవర్గం కార్యదర్శి జి. అబ్బాస్ తెలిపారు.ఏఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత అనేక సంవత్సరాల నుండి వర్కర్స్ అందర్నీ రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని పని ఒత్తిడి ,పని గంటలు తగ్గించాలని ,రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని ,ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని బీమా సౌకర్యం కల్పించాలని ,హెల్త్ కార్డులు ఇవ్వాలని ,కుటుంబంలో పిల్లలకు ఉచితంగా విద్య ,వైద్యం అందించాలని ప్రభుత్వమే స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రతినెల 1వ తేదీనే వేతనాలు ఇవ్వాలని అనేక డిమాండ్స్ తో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి 3000 వేల రూపాయలు ఉన్న వేతనాన్ని 12,500 కు పోరాటాల ద్వారా పెంచించడం జరిగింది. అయితే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్లకు ఏ విధంగా అయితే వేతనాలు ఇస్తున్నారో అదేవిధంగా మెడికల్ శానిటేషన్ వర్కర్స్ కూడా వేతనాలు ఇవ్వాలని ఈ సందర్భంగా సుంకయ్య అబ్బాసులు డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి కార్మికులకు అండగా నిలిచింది ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఒక ఏఐటీయూసీ మాత్రమేనని అశేష త్యాగాలు చేసి కార్మిక పక్షపాతిగా ఎన్నో ఉద్యమాలు ఆటుపోట్లు ఎదుర్కొని 105 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్నటువంటి ఏకైక కార్మిక సంఘం స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమే అని తెలిపారు ఏఐటియుసి ఎర్రజెండా నాయకత్వం లో భవిష్యత్తులో హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేవరకు పోరాటం చేస్తూ కార్మికులకు ఏఐటీయూసీ ఎర్ర జెండా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటియుసి లో తిరిగి చేరిన శానిటేషన్ వర్కర్లు ప్రసాదు, మౌలాలి, సారంబి, రాజ్యలక్ష్మి అపర్ణ సారాంబి కాంతమ్మ లు చేరినట్లు తెలిపారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదను తక్షణమే సస్పెండ్ చేయాలి

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 13:
బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరు కార్యాలయం ముందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి మరియు సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాదాసు నాగరాజు సమాచార హక్కు చట్టం అధ్యక్షులు జయన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ వందల సంఖ్యలో బాల్య వివాహాలు జరుగుతున్న జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ బాల్య వివాహాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన 13 సంవత్సరాల బాలికను ఆదోని పట్టణానికి చెందిన కోంద్రు దస్తగిరి అను అతను వివాహం చేసుకోవడం



జరిగిందని ఈ విషయాన్ని జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారి శారద దృష్టికి పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని సరియైన విచారణ జరపలేదని ఆమె తెలిపారు. ఎమ్మిగనూరు సిడిపిఓ కాశమ్మను విచారించి వివాహం కాలేదని చెప్పిందని అందువల్లనే ఆమెను వదిలేసినామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఆదోని టౌన్, ఎమ్మిగనూరు సి.డి.పి.ఓ, లు, ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదలు కలిసి బాల్య వివాహాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క బాల్యవివాహాలను అరికడతామని,బాలికను చదవనిద్దామని, బాలికను ఎదగనిద్దామని గోడలపై రాసుకునే వ్రాతలు రాతలు గానే మిగులుతున్నాయని ఆచరణలో మాత్రం శూన్యం అని ఆమె అన్నారు.ఐ.సి.డి.ఎస్ అధికారులు 13 సంవత్సరాల బాలికకు వివాహం జరిగిందంటే పట్టించుకోకుండా,చోద్యం చూసుకుంటూ,విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆమె తెలిపారు. బాల్య వివాహాలను పట్టించుకోని జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారి శారదపై ఎమ్మిగనూరు, ఆదోని సి.డి.పి.ఓ లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఐ.సి.డి.ఎస్ అధికారులు ధర్నా దగ్గరకు వచ్చి సమాధానం చెప్పాలని మహిళలు బైఠాయించగా కలెక్టరు కార్యాలయం ఏ ఓ. మహిళల దగ్గరకు వచ్చి కలెక్టరు దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు భారతమ్మ,కటికె భాను,హుస్సేన్ బి, ఆకుతోట పద్మావతి, ఎలిశమ్మ,ఈరమ్మ దస్తగిరమ్మ, ఖాసింబీ, అమీనాబీ, షేకూన్ బీ, లక్ష్మేశ్వరి, రత్న, జానకి, రాధమ్మ,ఈరమ్మ, రంగమ్మ, సుశీల, మరియమ్మ తదితర మహిళలు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 26వ తేదీన నాయి బ్రాహ్మణ కార్తీక వనభోజన మహోత్సవం

### -ఆలయ చైర్మెన్ ఊడుమాల్పురం మల్లుగాల్ల సుబ్బరాయుడు, రిటైర్డ్ డివిజనల్ పంచాయితి ఆఫీసర్

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 13:
నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ లోని త్యాగరాజ నగర్ నందు శ్రీ సీతారాను లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు నవంబర్ 26వ తేదీన మంగళవారం కార్తీక వనభోజనం మహోత్సవమును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఊడుమాల్పురం మల్లుగాల్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉదయం 6 గం%××% నుండి శివపార్వతులకు అభిషేక పూజ, ఉసిరి చెట్టు పూజ, ధన్వంతరి స్వామి పూజ, అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవము, సాంస్కృత కార్యక్రమాలు అనంతరం విద్యార్థులకు ప్రతిభ ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం, ధన్వంతరి ఆయుర్వేద అవార్డ్స్ మరియు సీనియర్ సిటిజన్స్ సన్మాన



కార్యక్రమములు జరుగును. అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగునన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు యన్.యం.డి. ఫరూక్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, బైరెడ్డి శబరి నంద్యాల పార్లమెంటు సభ్యులు, మల్లెల రాజశేఖర్ గౌడ్ టీటీడీ పాలకమండలి సభ్యులు, టి.డి.సి.నంద్యాల జిల్లా అధ్యక్షులు, టి.తులశిరెడ్డి ఎ.పి.మార్ఫెడ్ డైరెక్టర్ మరియు ప్రముఖ న్యాయవాది, యం.వైద్యం శాంతారమ్ టీటీడీ పాలకమండలి సభ్యులు, ఆర్.సదాశివం చైర్మన్ ఎ.పి. నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ %ు% డెవలఫ్ మెంట్ కార్పోరేషన్ నాయకులు హాజరుకానున్నారు. మనమందరం ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా ప్రతిష్టాత్మకంగా జరుపుకునే కార్తీక వనభోజన సంబరాలకు సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# సీఎం చంద్రబాబును కలిసిన బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్

అమరావతి, నవంబర్ 13ఆంధ్ర ప్రగతి:
భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. డైనమిక్ నేత, టెక్నాలజీపై బాగా పట్టున్న వ్యక్తి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, భారతదేశ పురోగతి పట్ల ఆయన విలువైన ఆలోచనల గురించి తెలుసుకోవడం ఈ భేటీ వెనుక ఉద్దేశమని వెల్లడించారు. యూనివర్సిటీల మధ్య ఒప్పందాలు, లోతైన సాంకేతిక పరిజ్ఞానం, గ్రీన్ ఎనర్జీ, ఆరోగ్య సేవల రంగం వంటి అంశాల్లో పరస్పర ప్రయోజనాల దిశగా బ్రిటన్-భారత్ మధ్య భాగస్వామ్యం బలోపేతం చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని లిండీ కామెరాన్ వివరించారు. ఆమె తన ట్వీట్ తో పాటు సీఎం చంద్రబాబును కలిసిన ఫోటోను కూడా పంచుకున్నారు.